జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | మంగళవారం 19 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 294 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

## ఘనంగా హీరో మంచు మనోజ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, అభిమానులు**



**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :**

హీరో మంచు మనోజ్ జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ వన్ హౌసింగ్ బోర్డ్ ఫంక్షన్ హాల్ లో ఆయన అభిమానులు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మనోజ్ తన సతీమణి మౌనికతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంచు మనోజ్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా తన వంతు ఈ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనుకుంటున్నట్లు ప్రకటించారు. ఐక్య ధైర్య సేవా సమితి సంస్థను ఏర్పాటు చేశానని దీని ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా పేద ప్రజలకు నా వంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీశైలం యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గాలి బాలాజీ పాల్గొని ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**హిమాయత్‌నగర్ గ్రామం నుంచి మైనార్టీ సోదరుల గులాబీ గూటికి చేరిక**

**సబితా ఇంద్రారెడ్డి నాయకత్వానికే చేవెళ్ల ప్రజల మద్దతు**

**కాంగ్రెస్ హామీలు అమలు చేయడంలో విఫలం సబితా ఇంద్రారెడ్డి విమర్శ**





**మొయినాబాద్, మే 18 (ప్రజా జ్యోతి)**

చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి రోజురోజుకు ప్రజాభిమానం పెరుగుతున్న నేపథ్యంలో హిమాయత్‌నగర్ గ్రామం నుంచి మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సలీం ఖాన్ సమక్షంలో పలువురు యువకులు, నాయకులు గులాబీ కండువా కప్పుకుని బిఆర్ఎస్ పార్టీలో చేరడం విశేషం. మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని చేరిన వారందరికీ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణలో నిజమైన అభివృద్ధి సాధ్యమైందని, ప్రజల ఆశయాలను నెరవేర్చగల శక్తి బిఆర్ఎస్‌కే ఉందన్నారు. రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రజలను మభ్యపెట్టే రాజకీయాలకు ప్రజలు ఇకపై తావివ్వరని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకటరెడ్డి, కొత్త నరసింహారెడ్డి, శ్రీహరి యాదవ్, రావుఫ్, నరోత్తం రెడ్డి, మొర శ్రీనివాస్, అంజయ్య గౌడ్, కృష్ణారెడ్డి, శ్యామ్‌రావు, హిమాయత్‌నగర్ గ్రామ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు,



కార్యకర్తలు, సబితమ్మ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



**ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు**

**ఫార్మాబాధిత గ్రామంలో రైతులు, కూలీలతో సమావేశం**

**హామీలు నెరవేర్చేలా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ**

**ఫ్యూచర్ సిటీ, గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రద్దు చెయ్యాలి**

**మరో మారు ఫార్మా పనుల్ని అడ్డుకున్న రైతులు**

# ఫార్మా సిటీ జిఓ 31ని రద్దు చెయ్యాలి



**యాచారం, మే 18 (ప్రజాజ్యోతి):**

వ్యవసాయానికి ముప్పు తెచ్చే కాలుష్య కారక పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయొద్దని మొదటినుంచి రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తూనే ఉన్నారని ఈ క్రమంలో ఫార్మాసిటీ జీవో 31 రద్దు చేయడంతో పాటు ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ, గ్రీన్ ఫీల్డ్ రోడ్డు రద్దు చెయ్యాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు చెప్పారు. సోమవారం ఫార్మా బాధిత గ్రామమైన నానక్ నగర్ లో ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతులు కూలీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం చేపట్టాల్సిన కార్యాచరణను చర్చించారు. ముఖ్యంగా కోర్టులో స్టే ఉండగా కోర్టు ఆర్డర్ ను ధిక్కరిస్తూ ప్రభుత్వ అధికారులు చట్ట వ్యతిరేకంగా చేయిస్తున్న పనులని అధికారులు వెంటనే ఆపాలన్నారు. అసైన్మెంట్ భూములకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పట్టా భూమీతో సమానంగా నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసి, పొజిషన్ చూపేవరకు ఎటువంటి పనులు చేయొద్దని నిర్ణయించారు. ఫార్మాసిటీ కోసం భూములు ఇవ్వని రైతుల పేర్లను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలని తద్వారా ఆన్లైన్లో రైతుల పేర్లు నమోదు చేసి రిజిస్ట్రేషన్ హక్కులు ఇతర హక్కులు అన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశ అనంతరం ఫార్మా భూముల్లో అక్రమంగా చేపడుతున్నా ఫార్మా పనుల్ని రైతులు మరో మరో పెద్ద ఎత్తున నినదిస్తూ అక్రమంగా చేపడుతున్న పనుల్ని టీజీఐఐసీ అధికారుల్ని అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకున్నా యదేచ్చగా పనులు చేపడుతున్నారని పనులు చేసేందుకు అవకాశం లేదన్నారు. వారి వద్ద ఎటువంటి అధికారిక పత్రాలు లేవని పైపెచ్చు ఆర్డీవో నోటి మాట ద్వారా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. పనులు చేయాలని ఆర్డీవో నోటి మాట ద్వారా ఆదేశించారని టిజిఐఐసి అధికారి ఉమామహేశ్వరరావు స్పష్టం చేశారు. అధికారిక పత్రాలు చూపేవరకు పనులు బంద్ చేయాలని రైతులంతా చెప్పారు.

## తాండూరులో ఫోక్సో కేసు నమోదు

-వివరాలు వెల్లడించిన పట్టణ సీఐ పరమేశ్వర్



**తాండూరు మే 18 ప్రజా జ్యోతి :-** తాండూర్ పట్టణ పోలీస్ స్టేషన్లో పోక్సో కేస్ నమోదు చేసినట్లు పట్టణ సీఐ పరమేశ్వర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. వివరాల్లోకి వెళితే కొడంగల్ నియోజకవర్గం ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలిక ను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించిన యువకుడు గర్భవతి చేసినట్లు చెప్పారు. బాలిక సమీప బంధువు అయిన తాండూరు మండలం గౌతాపూర్ గ్రామానికి చెందిన శివ కుమార్ అనే యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు వివరించారు. ఇట్టి విషయంపై బాలిక తల్లి తనకు న్యాయం చేయాలని తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సిఐ వెల్లడించారు. బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడైనా శివ కుమార్ పై అత్యాచారం, పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కి తరలించినట్లు సిఐ చెప్పారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రేమ పేరుతో మైనర్ బాలికల పైన ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఐనాపూర్ లో ఉపాధి హామీ కార్మికులకు షీ టీం అవగాహన కార్యక్రమం



**దోమ మే 18 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం దోమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయినాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్-100, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై వివరించారు. అలాగే బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన,కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించారు.ఇక మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాల నివారణతో పాటు సైబర్ హెల్ప్‌లైన్ 1930 వినియోగంపై కార్మికులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు సావిత్రి, శోభ తో పాటు ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

## చెంగోల్ లో మంచినీటి సమస్యకు పరిష్కారం

-వేసవిలో మంచినీటి సమస్య రానివ్వను

-నూతన పంపు మోటార్లను అమర్చిన గ్రామ సర్పంచ్





**తాండూరు మే 18 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా గ్రామ సర్పంచ్ నర్సమ్మ అడుగులు వేశారు. సోమవారం రోజు వెంకటేశ్వర దేవాలయం వద్ద గల పంపు మోటారు మరమ్మతులకు గురికావడంతో తక్షణమే ఆ వార్డు ప్రజల దాహార్తిని తీర్చడం కోసం నూతన పంపు మోటర్ల ను అమర్చడం జరిగిందని చెప్పారు. దీంతో వార్డు నంబర్ 5 లోని గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారం అయిందని చెప్పారు. అదేవిధంగా వార్డ్ నెంబర్ 7 లో ఉన్న మంచినీటి సమస్యకు కూడ శాశ్వత మంచినీటి సమస్యకు సైతం చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు మంచినీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు చేపట్టామని వివరించారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం గ్రామ సమస్యలపై దృష్టి కేంద్రీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు వెంకటేష్,మణికంఠ,గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం

- వెల్లడించిన జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కె విజయభాస్కర్




**వికారాబాద్ ప్రతినిధి, మే 18(ప్రజా జ్యోతి):** వికారాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో 17.145 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. జిల్లా మద్య నిషేధ అండ్ ఆబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు సోమవారం ఈ దాడులు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు గంజాయిని రైళ్ల ద్వారా తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో డిటిఎఫ్, ఎక్సైజ్, ఈగిల్ టీం, జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ సిబ్బంది సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానాస్పద లగేజీ బ్యాగ్‌ను పరిశీలించగా అందులో గంజాయి బయటపడింది.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గంజాయి తరలించిన వ్యక్తుల వివరాలు ఇంకా తెలియరాలేదు. అక్రమ మాదకద్రవ్యాల విక్రయం, రవాణా చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సహకరించి అనుమానాస్పద సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ దాడులలో డీటీఎఫ్ సిఐ శ్రీనివాస్, ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ వికారాబాద్ ఎస్సై శ్రీనివాస్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుడిని తొలగిస్తానని హెచ్చరించిన సర్పంచ్

-గత నాలుగేళ్లుగా కార్మికుడిగా పనిచేస్తున్న నన్నెందుకు తొలగిస్తారు

-పంచాయతీ కార్మికుడు బొంకూరు శాంతప్ప

**తాండూరు మే 18 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం జినుగుర్తి గ్రామపంచాయతీలో కార్మికుడిగా పని చేస్తున్న బొంకూరు శాంతప్పను గ్రామ పంచాయతీ కార్మికుడిగా తొలగిస్తున్నట్లు జిన్గూర్తి గ్రామ సర్పంచ్ మడపాటి శరన్ హుకుం జారీ చేశాడని చెప్పారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుడు శాంతప్ప మాట్లాడుతూ తనకు ఇల్లు లేకపోవడంతో సొంత డబ్బులతోనే ఇల్లు నిర్మించుకుంటున్నానని చెప్పారు.




ఇంటికి సంబంధించిన రాయి మట్టిని రోడ్డుపైన నిలువ చేసుకోవడంతో తనను పనిలోకి రావద్దని గ్రామ సర్పంచ్ శరన్ హెచ్చరిస్తున్నట్లు చెప్పారు. తాను ఎప్పటి మాదిరిగానే పంచాయతీ కార్మికుడిగా మురుగునీటి కాలువల శుభ్రత వంటి పనులు చేస్తూనే ఇంటి నిర్మాణం పనులు చేపట్టానని గుర్తు చేశారు. తాను ఏ తప్పు చేయకపోయినా రోడ్డుమీద ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించే రాయి, మట్టి నిల్వ చేయడం కారణంగానే పంచాయతీ విధుల్లో నుండి తొలగిస్తున్నట్లు హుకుం జారీ చేశారని చెప్పారు. ఈనెల 15 నుండి నీవు పంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహించవద్దని హెచ్చరించినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. తనకు సొంత ఇల్లు లేకపోయినా ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని తన సొంత డబ్బులతోనే ఇల్లు నిర్మించుకున్నప్పటికీ ఇలా మాట్లాడితే ఎలా అని ఆవేదన వ్యక్తపరిచారు.

# వికారాబాద్ జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ ఎస్పీ సంయుక్త తనిఖీలు

**వికారాబాద్ ప్రతినిధి, మే 18( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా తో కలిసి కోడంగల్ సబ్ డివిజన్ పరిధిలోని పలు వరి కొనుగోలు కేంద్రాలు (పిపీసీ లు), గోదాములు, రైస్ మిల్లులను సోమవారం సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా బొంరాస్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంరాస్‌పేట్, బురన్‌పూర్ గ్రామాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌల్తాబాద్ గ్రామంలోని పిపిసి కేంద్రం, గోదాంను సందర్శించి ధాన్యం నిల్వలు, రవాణా, కొనుగోలు ప్రక్రియపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే దుద్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌరారం గ్రామంలోని రైస్ మిల్‌ను తనిఖీ చేసి నిర్వహణ విధానాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వ





కొనుగోలు కేంద్రాల ద్వారా తమ ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా విక్రయించేలా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. ధాన్యం తరలింపులో జాప్యం లేకుండా చూడాలని, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తోందన్నారు. మధ్యవర్తుల జోక్యం లేకుండా కొనుగోళ్లు జరిగేలా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని ఇప్పటికే డీఎస్పీ స్థాయి అధికారులకు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కోడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి ఆర్మీ భూముల ఆక్రమణపై అకుల సతీష్ మరియు బృందం ఫిర్యాదు

**కుత్బుల్లాపూర్ మే 18(ప్రజా జ్యోతి ):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలం కొంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 100లో ఉన్న ఆర్మీ ప్రభుత్వ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణల విషయమై అకుల సతీష్ మరియు ఆయన బృందం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు అందజేశారు. సుమారు 776 ఎకరాల ఆర్మీ భూమిలో దాదాపు 3.6 ఎకరాలను కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాలు, తప్పుడు రికార్డులు సృష్టించి ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆక్రమణదారులు కాంపౌండ్ వాల్స్, అంతర్గత రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి అక్రమ వెంచర్‌గా అభివృద్ధి చేస్తున్నారని ఆరోపించారు.

ఈ వ్యవహారంలో కొంతమంది రెవెన్యూ, జిహెచ్ఎంసి మరియు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం చేస్తూ పూర్తి స్థాయి విచారణ



చేపట్టాలని కోరారు.గతంలో ఈ అంశంపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం బయటపడుతున్న వివరాల ప్రకారం కొంతమంది ఎమ్మెల్యే అనుచరుల ప్రమేయం ఈ భూ స్కామ్‌లో ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. ఒక ఎమ్మెల్యే సహకారం లేకుండా ఇంత పెద్ద స్థాయిలో ఆర్మీ భూముల ఆక్రమణ జరగడం సాధ్యం కాదని నల్ల జై శంకర్ గౌడ్ మరియు అకుల సతీష్ పేర్కొన్నారు. అలాగే ఆర్మీ, రెవెన్యూ, జిహెచ్ఎంసి మరియు సర్వే శాఖలతో కలిసి వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి, ఆక్రమణకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను తొలగించి భూమిని తిరిగి ఆర్మీ శాఖకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులి బాలరాం, మనీష్ నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.దేశ రక్షణకు సంబంధించిన ఆర్మీ భూముల ఆక్రమణ జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఈ బి ఈ డి పంకజను కలిసిన కలిసిన పరమేశ్వర్ రెడ్డి





- ప్రజా సమస్యలపై వినతి పత్రం

**ఉప్పల్, మే 18, ప్రజా జ్యోతి :**ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సోమవారం హెచ్ఎఫ్ డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

**ప్రధానంగా లేవనెత్తిన సమస్యలు:**

- బీరప్ప గడ్డ - వాకిటి బుచ్చి రెడ్డి ఇంటి వద్ద కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం.
- బీరప్ప గడ్డ రామాలయం గల్లీ - కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు.
- చిలకనగర్ కుమారి కుంట - గత రెండు వారాలుగా నీటి సరఫరా లేదు, వెంటనే పునరుద్ధరించాలి.
- బీరప్ప గడ్డ డివిజన్ శ్రీనగర్ - వాటర్ పొల్యూషన్ సమస్య, కొత్త మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు.
- ఉప్పల్ డివిజన్ - ఓల్డ్ విలేజ్, కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, విజయపురి కాలనీలో గత రెండు వారాలుగా మంచినీటి సరఫరాలో ప్రెషర్ లేదు.
- వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ రామ్ రెడ్డి నగర్ - వాటర్ పొల్యూషన్, వెంటనే కొత్త పైప్ లైన్లు ఏర్పాటు.
- రామంతాపూర్ బాగాయత్ - కొత్త అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు వేగవంతం చేయాలి.

పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ .."ఉప్పల్ నియోజకవర్గంలో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. ప్రజలు నీళ్లు లేక, కలుషిత నీళ్లు తాగి ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలి. టెండర్ పూర్తయిన చోట పనులు వేగవంతం చేయాలి" అని కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే మా ప్రథమ కర్తవ్యం**

ఈ కార్యక్రమం లో అకిటి ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్,అరుణ్ పటేల్, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి మహేందర్ ముదిరాజ్, జగదీష్, అశోక్, బాలచందర్, అనూప్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు

## అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు.

- సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.



**కుత్బుల్లాపూర్ మే 18(ప్రజా జ్యోతి ):** నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప పోచమ్మ దేవాలయం వద్ద అధికారులు, కాంట్రాక్ట్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు తాగే మంచి నీళ్ల పైపుకు రంధ్రం పడడం వల్ల మున్సిపల్, వాటర్ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయం లోపం వల్ల నీటి సరఫరా ఆగిపోయింది. ఈ సమాన్వయం లోపని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు, వాటర్ డిపార్ట్మెంట్ వల్ల సమన్వయ లోపం వల్ల సామాన్య ప్రజలకు నీళ్లు రావడం లేదు అని అన్నారు. ప్రజలకు నీళ్లు అధించవలసిన వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, రోడ్డులు ఇతర సౌకర్యాలు సమాకూర్చే మున్సిపల్ అధికారుల సమన్వయ లోపం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బదులకు గురి అవుతున్నారు అని గుర్తు చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక రోజు నీళ్లు రాకపోతే నెల బిల్లులో ఒక రోజు బిల్ కట్ చేసి ఇస్తారా అని ప్రశ్నించారు. కనుక నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్ట్ లైసెన్సు వెంటనే రద్దు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనను గాలికి వదిలేసింది కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చింది
- అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అభివృద్ధి శూన్యం
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్రజలకు చేసింది ఏమీ లేదు అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మహిళా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పరిపాలనపై ఇప్పటికే ప్రజలు విసిగి పోయారని, అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నర సంవత్సరాల కాలం గడిచినా చేసింది ఏమీ లేదని అన్నారు. ముఖ్యంగా మహిళలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా తులం బంగారం ఇస్తామని అలాగే ప్రతి మహిళకు 2500 ఇస్తామని చెప్పి అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ఎక్కడ ఎన్నికలు జరిగితే అక్కడ తప్ప బతుకమ్మ చీరలు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన లక్ష రూపాయలు కళ్యాణ్ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం, బతుకమ్మ చీరలు, పెన్షన్ 200 నుంచి 2000 చేయడం ఇటువంటి మంచి నిర్ణయాలు ఆయన తీసుకున్నదే తప్ప కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క మంచి పని కూడా చేయలేదని అన్నారు. కెసిఆర్ కట్టిన డబుల్ బెడ్ రూములు కూడా ఇప్పటికే 40 వేలకు పైగా ఉన్నాయని కనీసం అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఎక్కడ చూసినా వ్యర్థాలు పెరిగిపోయి దోమలు బెడద ఎక్కువైందని, దీంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, కనీసం దోమల మందు కూడా పిచికారి చేయడం లేదని, అలాగే మంచినీటి సమస్యలు తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రజారోగ్యం పట్ల ఎంతో శ్రద్ధ తీసుకునేవారని, మంత్రులు ముఖ్యమంత్రితో సహా ఎవరిష్టారాజ్యంగా వాళ్ళు ఉంటూ.. ప్రజా పరిపాలన గాలికి వదిలేసారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల్లో ఉంటూ ప్రజలకి బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ మనం ముందుకు వెళదామని, అలాగే ఈ నెల 25వ తారీఖున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారధ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గంలోని కార్యకర్తల సమావేశానికి పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని, తిరిగి మళ్లీ భవిష్యత్తులో కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, పగడాల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ తహసిల్దార్ గా అమర్ లింగం గౌడ్ బాధ్యతల స్వీకరణ

- రైతులకు ఎలాంటి సమస్యలున్న తహసిల్దార్ కార్యాలయంకు వచ్చి పరిష్కరించుకోవాలి
- శంషాబాద్ తహసిల్దార్ కే.అమర్ లింగం గౌడ్

**రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి):** రైతులకు ఎలాంటి సమస్యలున్న తహసిల్దార్ కార్యాలయంకు వచ్చి పరిష్కరించుకోవాలి శంషాబాద్ తహసిల్దార్ కే.అమర్ లింగం గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో గత వారం రోజుల క్రితం మూడు రోజులుగా వరుసగా ఏసీబీ తనిఖీలు నిర్వహించింది, కార్యాలయంలో కొన్ని భూములకు సంబంధించి భూ బదలాయింపులు అవకతవకలు జరిగాయని దానికి సంబంధించిన కీలకపాత్రలు ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు దీనికి సంబంధించిన పూర్తి నివేదికను ఏసీబీ అధికారులు పై అధికారులకు నివేదించడంతో నివేదిక ఆధారంగా శంషాబాద్ లో తహసిల్దార్ గా పనిచేస్తున్న తహసిల్దార్ రవీందర్ దత్ పై జిల్లా కలెక్టర్ బదిలీ వేటు పడింది. శంషాబాద్ తహసిల్దార్ రవీందర్ దత్ ను కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. శంషాబాద్ మండలం నూతన తహసిల్దార్ గా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న కే. అమర్ లింగం గౌడ్ ను నియమించారు. దీంతో సోమవారం శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవీందర్ దత్ నుండి నూతన తహసిల్దార్ అమరలింగం గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ



సందర్భంగా శంషాబాద్ నూతన తహసిల్దార్ అమర్ లింగం గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ మండల తహసిల్దార్ గా పనిచేయడం తనకు చాలా సంతోషం కలిగిస్తుందని అన్నారు. శంషాబాద్ లోని రాజకీయ నాయకులు, ప్రజలు, పత్రికా విలేకరుల నుండి పూర్తి మద్దతు లభిస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. ముఖ్యంగా మండలంలోని రైతులకు భూభారతికి సంబంధించిన ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయానికి వచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో భూ సమస్యలు పరిష్కరించడానికి ఎవరైనా డబ్బులు అడిగితే ఎవరికి భయపడకుండా నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

# ప్రజాభీష్టం మేరకు ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ భూతాన్ని అడ్డుకుందాం

- బాధిత గ్రామాల ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రజల నిర్ణయం వైపే తన అడుగులు ఉంటాయని స్పష్టం చేసిన ఎమ్మెల్యే

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 18 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల, చిన్న రావిరాల గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 268 లో 494 ఎకరాల విస్తీర్ణంలో ప్రజా జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఏకో టౌన్ పేరుతో ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చొరవ చూపాలంటూ, గతంలో క్రషర్ మిషన్స్ ఏర్పాటుతో వాయు కాలుష్యం జల కాలుష్యంతో నిండిపోయి ఇప్పుడిప్పుడే ఊపిరి పీల్చుకుంటున్న ప్రస్తుత తరుణంలో మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా వాతావరణ కాలుష్యం తో పాటు ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చొరవ చూపాలంటూ ఇబ్రహీంపట్నం



నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని సోమవారం క్యాంపు కార్యాలయంలో చిన్న రావిరాల గ్రామ సర్పంచ్ పబ్బతి బాలకిషన్ గౌడ్,కవాడి పల్లి గ్రామ సర్పంచ్ కొలను ప్రసన్న లక్ష్మీ రవీందర్ రెడ్డి, పిల్లాయిపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల మహాలక్ష్మి దానయ్య, జగత్ పల్లి సర్పంచ్ ఇట్ట మోని కృష్ణవేణి మహేష్ యాదవ్, పెద్దగూడెం గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, బండ రావిరాల మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కలుసుకొని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజాభీష్టం మేరకు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఏకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను ఉపసంహరించుకునేలా తన వంతు కృషి చేస్తానన్నారు, గతంలో ఆ ప్రాంత ప్రజలు ఎంత నరకయాతన అనుభవించారో తాను ప్రత్యక్షంగా చూశానని, తాను ప్రజల మనిషినని ఎకో టౌన్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదన ఉపసంహరించుకునే వరకు ప్రజల పక్షాన నిలబడతానన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తమకు స్పష్టమైన హామీని ఇవ్వడంతో ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళా సంఘాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో మహిళా భవన్ స్లాబ్ పనులు ప్రారంభం



**కొత్తూర్ మే 18 (ప్రజా జ్యోతి):** మహిళా సంఘాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వమని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు.నందిగామ మండల పరిధిలోని సిడి తాండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ ముడావత్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో మహిళ డోక్రా బిల్డింగ్ స్లాబ్ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో సిడి తాండను అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అన్నారు.మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళా సంఘాలు స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి సాధించి కోటీశ్వరులుగా ఎదగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు భవనాలు, మౌలిక వసతులు కల్పించడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ రవీందర్ నాయక్,నందిగామ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు,వార్డ్ సభ్యులు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్,నగేష్ నాయక్, శాంతి శ్రీనివాస్,మెగావత్ పత్తి శ్రీను,రాజేష్ నాయక్,నాయకులు బాబు నాయక్,గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.








## వ్యవసాయ బోరు మోటార్ల దొంగలు అరెస్టు

**తలకొండపల్లి,మే 18 (ప్రజాజ్యోతి):** వ్యవసాయ పొలాల వద్ద రాత్రి సమయంలో బోరు మోటార్లు,స్టార్టర్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను తలకొండపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.ఇన్స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పడకల్ గ్రామానికి చెందిన ఉదరీ మల్లేష్,గోల్సాం శ్రీనివాసులు జల్సాలకు,మద్యానికి అలవాటు పడి డబ్బులు సులభంగా సంపాదించాలని నిర్ణయించుకున్నారు.వీరిద్దరూ కలసి పడకల్ గ్రామం శివారులో గత కొన్ని రోజుల క్రితం బోరు మోటర్ మరియు స్టార్టర్ ని దొంగతనం చేసినట్లు పోలీసులు గుర్తించారు.రెండు కేసుల్లో వీరిద్దరు ఉండగా మరొక కేసులో వీరిద్దరు అదే గ్రామానికి చెందిన మొకిరాళ్ల మల్లయ్య ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుల నుంచి ఒక ట్రాక్టర్,టీవీఎస్ మోటర్ సైకిల్,రెండు బోరు మోటర్లు,ఒక స్టార్టర్ ని రికవరీ చేశారు.త్వరితగతిన కేసును పరిష్కరించిన ఎస్సై కె.శేఖర్ మరియు కానిస్టేబుల్స్ నాగని శ్రీనివాస్,నిరంజన్,రమేష్,జాషువాను ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి అబినందించారు..

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు



**దోమ మే 18 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో గ్రామస్తుడైన షాన్ పాషా నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ను దోమ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ పిఏసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,మండల అధ్యక్షులు శాంతు కుమార్,మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్,జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ లు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారుడు తనకు ఇల్లు మంజూరు చేసిన స్థానిక నాయకులకు,ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నాయకులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి,గోపాల్,రాఘవేందర్ రెడ్డి,షబ్బీర్,ఎర్ర సారంగి,కండక్టర్ మల్లయ్య,షంషుద్దీన్ రాఘవేందర్,సర్దార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభం

- “మాజీ కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కొత్తపేట--నాగోల్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్ ను కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్లు తక్కువ ధరల్లో అందుబాటులో ఉండడం వల్ల సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. స్టోర్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు శ్రీనివాస్ రావును అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా 10వ తరగతి టాపర్ భౌరంపేట్ విద్యార్థి లక్ష్మీనారాయణ ను అభినందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ మే 18(ప్రజా జ్యోతి ):** ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో మేడ్చల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా టాపర్‌గా నిలిచిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్, భౌరంపేట్ పాఠశాల విద్యార్థి లక్ష్మీనారాయణ మరియు దుండిగల్ మండల్ ద్వితీయ స్థానం వచ్చిన గాగిల్లపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శైలజను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద వారిని అభినందిస్తూ శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి జిల్లా టాపర్‌గా నిలవడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో మరింత కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థిని ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, భిక్షపతి గౌడ్ ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందకరమని, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , నాచారం మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఆశ వర్కర్లు





**ఉప్పల్, మే 18,ప్రజాజ్యోతి :** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసం లో ఆశా వర్కర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమ సమస్యలు, విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆశా వర్కర్లు ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల ప్రతినిధులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరప్ప కళ్యాణానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



**ఉప్పల్, మే18,ప్రజాజ్యోతి :** రామంతాపూర్‌లోని బీరప్ప దేవాలయంలో నిర్వహించిన బీరప్ప కల్యాణ మహోత్సవంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు



నిర్వహించగా, ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉప్పల్ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడిపల్లి లో ఉన్న రెండు భారీ ట్యాంకులను నింపి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలి.





**ఉప్పల్,మే18,ప్రజాజ్యోతి:** మేడిపల్లి, పీర్జాదిగూడ ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని ఎవీబొ అధికారులకు వినతిపత్రం అందజేసిన తుంగతుర్తి రవి సోమవారం మేడిపల్లి, పీర్జాదిగూడ పరిధిలోని పలు తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీబొఉాదీ) జనరల్ మేనేజర్ (+వీ) సంతోష్ కుమార్ కు డీజీమ్ సరిత కు ఉప్పల్ జోన్ ఎవీబొ కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. లి?ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. మేడిపల్లి పీర్జాదిగూడ డివిజన్లలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వినతిపత్రంలో ప్రధాన సమస్యలైన మేడిపల్లిలో ఉన్న రెండు భారీ రిజర్వాయర్ ట్యాంకులను పూర్తిగా నింపి, ప్రతి ఇంటికీ నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని,?మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో జరుగుతున్న నీటి లీకేజీలను అరికట్టాలని, కాలం చెల్లిన పాత పైప్‌లైన్ల స్థానంలో నూతన పైప్‌లైన్లను రీప్లేస్ చేయాలని కోరారు.?తాగునీటి సౌకర్యం లేని పలు కాలనీలను గుర్తించి, అక్కడ కొత్తగా తాగునీటి పైప్‌లైన్లను ఏర్పాటు చేయాలని జీఎం గారిని కోరారు. ఈ కార్యక్రమం లో సోమయ్య, బర్రె నాగరాజు,పద్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి,మే18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన కాలే అనిల్ ఆదివారం అకాలీ మరణం పొందారు. ఈ విషాదమైన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఏమిరెడ్డి భగవాన్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. తధానంతరం వారికి తక్షణసాయంగా రూ.2వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహేష్,దుడ్డు రమేష్,బాల్ జంగయ్య,శాగంటి శ్రీశైలం,యాదగిరి,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు గుండె గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ 108 డివిజన్ పరిధిలో ఉన్న ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,గుండె గణేష్ ముదిరాజ్,జాజి రావు రాము,దర్గా శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్ల దుస్థితి, రోడ్డు రిపేర్ మరియు ప్యాచ్ వర్క్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకొని,రోడ్డు రిపేర్,ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరడం జరిగింది.

## మక్కా మదీనా యాత్రకు వెళ్తున్న రఫిక్ కు శుభాకాంక్షలు,

సోదరభావానికి నిలువెత్తు నిదర్శనం పరమేశ్వర్ రెడ్డి,



**ఉప్పల్, మే18, ప్రజాజ్యోతి :** పవిత్ర మక్కా మదీనా యాత్రకు బయలుదేరుతున్న రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఫిక్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: "రఫిక్ పవిత్ర యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని క్షేమంగా తిరిగి రావాలి. మీ ప్రార్థనల్లో ఉప్పల్ ప్రజల సుఖశాంతులు, రేవంత్ రెడ్డి సర్కార్ విజయం కోసం దువా చేయండి. మీ యాత్ర మనందరికీ శుభం కలిగిస్తుంది" అని ఆకాంక్షించారు. మత సామరస్యానికి కాంగ్రెస్ మారుపేరు, అందరి సంక్షేమమే మా ధ్యేయం, రఫిక్ కు హజ్ యాత్ర శుభప్రదం కావాలి. అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని అన్నారు

# శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యాధునిక కార్గో టెర్మినల్ 2 ప్రారంభం










- హైదరాబాద్‌ను గ్లోబల్ లాజిస్టిక్స్ హబ్‌గా మరింత బలోపేతం చేసే దిశగా కొత్త ప్రమాణం

**రాజేంద్రనగర్ మే 18 (ప్రజా జ్యోతి)** జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (జీహెచ్ఐఏఎల్) శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యాధునిక కార్గో టెర్మినల్-2ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రపంచ స్థాయి ఎయిర్ కార్గో మరియు లాజిస్టిక్స్ కేంద్రంగా విమానాశ్రయ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలిచింది. దేశీయ మరియు అంతర్జాతీయ కార్గో రవాణా పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఎయిర్‌లైన్స్, ఫ్రైట్ ఫార్వార్డర్స్, లాజిస్టిక్స్ ఆపరేటర్లు మరియు నియంత్రణ సంస్థలకు అత్యాధునిక మౌలిక సదుపాయాలను అందించేందుకు ఈ టెర్మినల్‌ను రూపొందించారు.

16,864 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కొత్త టెర్మినల్, అధిక సామర్థ్యంతో పాటు భవిష్యత్ విస్తరణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపుదిద్దుకుంది. ప్రారంభ దశలో సంవత్సరానికి సుమారు 50,000 మెట్రిక్ టన్నుల కార్గో నిర్వహణ సామర్థ్యంతో కార్యకలాపాలు ప్రారంభించనున్న ఈ టెర్మినల్, భవిష్యత్తులో సామర్థ్యాన్ని రెండింతలు పెంచుతూ సంవత్సరానికి 100,000 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించే అవకాశాన్ని కలిగి ఉంది.

ఈ సందర్భంగా జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సీఈఓ కదిర్ కదిరవన్ మాట్లాడుతూ..కార్గో టెర్మినల్-2 ప్రారంభం జీహెచ్ఐఏఎల్‌కు మాత్రమే కాకుండా, హైదరాబాద్‌ను ఆసియాలో ప్రముఖ ఎయిర్ కార్గో మరియు లాజిస్టిక్స్ గేట్‌వేగా తీర్చిదిద్దే దిశలో ఒక కీలక ఘట్టం. ఇది కేవలం మౌలిక సదుపాయాల విస్తరణ మాత్రమే కాదు, భవిష్యత్‌పై మా దృఢ సంకల్పానికి నిదర్శనం అన్నారు. ప్రాణ రక్షక ఔషధాల నుంచి అత్యవసర ఎక్స్‌ప్రెస్ సరుకుల వరకు అత్యంత కీలకమైన కార్గో అవసరాలను వేగం, ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతతో నిర్వహించే విధంగా ఈ టెర్మినల్‌ను అభివృద్ధి చేశాము. ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే ప్రపంచ స్థాయి కార్గో మౌలిక సదుపాయాలను అందిస్తూ, హైదరాబాద్‌ను గ్లోబల్ లాజిస్టిక్స్ మ్యాప్‌పై మరింత బలంగా నిలబెట్టడంలో ఈ టెర్మినల్ కీలక పాత్ర పోషిస్తుంది అని తెలిపారు.

జీఎంఆర్ ఏరో కార్గో అండ్ లాజిస్టిక్స్ సీఈఓ సంజీవ్ ఎడ్వర్డ్ మాట్లాడుతూ..హైదరాబాద్‌లో కొత్త కార్గో టెర్మినల్ ప్రారంభం భారతదేశ ఎయిర్ లాజిస్టిక్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందిస్తూ, పరిశ్రమలకు వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడే సేవలను అందించడంలో జీఎంఆర్ ఏరో--కార్గో అండ్ లాజిస్టిక్స్ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని అన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

- అమృత తండాలో నివసిస్తున్న నిరుపేదలుకు డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలి
- కెపిహెచ్బి లో ఉన్న ఎన్టీఆర్ స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించాలి
- 100 పడకల ఆసుపత్రి పనులను వేగవంతం చేయాలి
- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు






**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో సోమవారం జరిగిన జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో సహా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కేపీహెచ్బీ లోని ఎన్టీఆర్ స్కూలుకు సంబంధించి ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభించామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు ఆగడంపై ఆ విషయమై ఎన్నోసార్లు కలెక్టర్ కు నివేదించామని, ఆ స్థలాన్ని జిహెచ్ఎంసికి కేటాయించి.. స్కూల్ నిర్మాణం పూర్తి చేసే విధంగా అధికారులకు సూచనలు ఇవ్వాలని అన్నారు. సొంత నిధులతో స్కూల్ నిర్మిస్తామన్నా కూడా ముందుకు రావడం లేదని తెలిపారు. అలాగే ఫతేనగర్ డివిజన్ అమృత తండాలో ఉంటున్న నిరుపేదలుకు కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని తెలిపారు. అలాగే కెపిహెచ్బి లో జిహెచ్ఎంసి స్థలాలలో కూడా హౌసింగ్ బోర్డు వారు బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, ఇవి ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. అలాగే ప్రశాంత్ నగర్ లోని హెల్త్ సెంటర్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించామని ఇప్పటికే పనులు ప్రారంభించాలని అధికారులకు తెలిపామని, ఆ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కెపిహెచ్బి లోని 100 పడకల ఆసుపత్రి పనులు వేగవంతం చేసే విధంగా చూడాలని, దీనికి టెండర్లు కూడా పూర్తి చేసి గుత్తేదారిని కూడా నియమించడం జరిగిందని, ఆసుపత్రి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తే నిరుపేదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సమావేశంలో కోరారు.

# ఉప్పల్ -శ్రీ శ్రీ నగర్ రోడ్డు ప్రారంభం





**ఉప్పల్, మే18, ప్రజా జ్యోతి :**

**శివారు కాలనీల అభివృద్ధే మా ధ్యేయం**

గత నెలలో శ్రీ శ్రీ నగర్ కాలనీ వాసులు "మా రోడ్డు సరిగా లేక ప్రమాదాలకు గురవుతున్నాం, వెంటనే రోడ్డు వేయించండి" అని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు, వెంటనే స్పందించిన రజిత పరమేశ్వర్ రెడ్డి ?90 లక్షలు శాంక్షన్ చేయించారు,

**ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం సోమవారం ఉదయం శ్రీ శ్రీ నగర్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి.**

ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "మున్సిపల్ అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులు మొదలు పెట్టించాం. కాలనీ సమస్యలు నా దృష్టికి తీసుకురండి, వెంటనే పరిష్కరిస్తా. శివారు కాలనీ అయినా, మెయిన్ రోడ్డు అయినా అభివృద్ధిలో తేడా ఉండదు" అని హామీ ఇచ్చారు.

రోడ్డు పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ రజిత పరమేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు, మాట ఇస్తే.. పని చేసి చూపిస్తాం, శివారు కాలనీలకు కూడా సమ న్యాయం, ఈ కార్యక్రమంలో ఎస్. నాగరాజు అరురు కిషోర్ కుమార్ ఎం. భరత్ రాజ్ గౌడ్ వై. సుధాకర్ రావు, అప్పన శ్రీనివాస్, ఎం. గిరి బాబు, డా.ప్రవీణ్, వైఎస్ఎన్ మూర్తి, మల్లికార్జున రావు, మల్లా రెడ్డి, సత్యన్, పి. సత్యనారాయణ, శంకర్ గౌడ్ అరురు పల్లవి , అప్పన వెంకట కుమారి , హరి కుమారి , రాధ , స్వరూప , శోభ, అనంత పద్మ, జయమ్మ, వీరమణి కాలనీ సభ్యులు పాల్గొన్నారు,

# క్రీడాకారులకు బహుమతులు అందజేత

- ముగిసిన జిల్లాస్థాయి అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4
- ఆకట్టుకున్న క్రికెట్ టోర్నమెంట్ చివరి పోరు



**తలకొండపల్లిమే 18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్-16 క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ టోర్నమెంటులో దాదాపు 18టీమ్స్ పాల్గొనగ అందులో లింగరావుపల్లి వార్సెస్ లేమామిడి టీమ్ లు ఫైనల్ ఆడటం జరిగింది. ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో లింగరావుపల్లి టీం మొదటి విజేతగా నిలిచింది విజేతలకు మొదటి బహుమతి లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి రూ.10వేల రూపాయలు,రెండవ బహుమతి లింగరావుపల్లి ఉప సర్పంచ్ భూత్కూరి వెంకట్ రెడ్డి రూ.5వేల రూపాయలు, క్రీడాకారులకు టీ షర్ట్ దాత సినియర్ క్రీడాకారులు రాజమౌని తిరుపతి రూ.4వేల రూపాయలు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు క్రీడల ద్వారా కూడా ఉద్యోగ అవకాశలు ఉంటాయని,క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు. క్రీడలని ప్రోత్సహించడం ద్వారా గ్రామాల్లో ఐక్యమత్యని పెంపొదిస్తాయని తెలిపారు. గెలుపోందిన టీంలకు శుభాకాంక్షలు తెలుపారు. క్రీడలలో ఓడినా నిరాశ చెందవద్దని గెలుపు ఓటములు సహజం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ క్రీడాకారులు యువత తదితరులు పాల్గొనడం జరిగింది.

## దేవుని పడకల్ లో మట్టి రోడ్డుకు మరమ్మత్తులు



**తలకొండపల్లి, మే18 ప్రజాజ్యోతి :**తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామపంచాయతీ పరిధిలో గల స్మశానవాటిక వైపు వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయం కావడంతో అటుగా వెళ్లే రైతులకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం పట్ల గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ స్పందించి సోమవారం పొట్టి రోడ్డుకు మొరంపోసి మరమ్మతులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ కు రైతులు,గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి వెంకటేష్,పంచాయతీ కార్యదర్శి ఆశిస్ రెడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 17 వినతులు

- త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆర్డీఓ ఆదేశం



**చేవెళ్ల, మే 18(ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆర్డీఓ పార్థసింహారెడ్డి



ఆదేశించారు. చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. ఆర్డీఓ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజల నుంచి మొత్తం 17 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు 3, హౌసింగ్ శాఖకు 3, ఆర్టీసీ శాఖకు 1, ఇరిగేషన్ శాఖకు 1తో పాటు పెన్షన్‌కు సంబంధించిన పలు వినతులు వచ్చినట్లు పేర్కొన్నారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ ఆదేశించారు. ఫిర్యాదుదారులకు వ్రాతపూర్వక సమాధానం ఇవ్వాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల పురోగతిని కూడా సమీక్షించినట్లు తెలిపారు. ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
- జిల్లాలో 37 పీపీసీ కేంద్రాల ప్రారంభం
- 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ఇందుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ
- నిబంధనలను ఉల్లంఘిస్తే మిల్లర్లపై క్రిమినల్ కేసులు
- అన్ని ప్రాంతాల్లోని వెయ్‌బ్రిడ్జ్‌లలో తూకం ఒకే విధంగా ఉండాలి





**ఇబ్రహీంపట్నం మే 18 ప్రజాజ్యోతి:** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. ఇప్పటి వరకు 37 పీపీసీ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇందుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేయడం జరిగిందని అదనం కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు (తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని సూచించారు. అలాగే మిల్లుల వద్ద ఏ వాహనం కూడా ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో ఏవైనా ఉల్లంఘనలు గమనించినట్లయితే సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏఈఓలు ధాన్యం నాణ్యతను సక్రమంగా ధృవీకరించాలని, ధృవీకరణ అనంతరం నాణ్యతపై ఎటువంటి ఫిర్యాదులు రావద్దని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా కోసం, కాంట్రాక్టర్‌లు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా వాహనాలను అందుబాటులో ఉంచాలని హెచ్చరించారు. అలాగే డీఎల్‌ఎంఓ, వెయ్‌బ్రిడ్జ్‌లను తనిఖీ చేసి, అన్ని ప్రాంతాల్లో తూకం ఒకే విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యాత్మక కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించేందుకు అదనపు కలెక్టర్ మరియు ఈఓఈడి(=వజ), జిల్లా అధికారులకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (=వజ), జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎం., డీసీఎస్ఓ, డీఆర్‌డీఓ, డీఎంఓ, డీఎల్‌ఎంఓ, డీసీఓ మరియు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు ఎలక్షన్ గా పని చేయాలి

- బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- కాటేదాన్ లో వివిధ పార్టీలకు చెందిన యువకులు మాజీ మంత్రి సబితా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక





**రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపు ఎలక్షన్ గా పని చేయాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ లో వివిధ పార్టీలకు చెందిన యువకులు కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, కొంపల్లి జగదీష్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తిక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, రానున్న రోజుల్లో జిహెచ్ఎంసి ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ గెలిపి లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క ఆమీని అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వాడ వాడకు తీసుకెళ్లి ప్రజలను వివరించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సృష్టిస్తున్న సమస్యలపై ప్రజల పక్షాన ఉండి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ యాదవ్ కొంపల్లి జగదీష్, మైసిరెడ్డి, సమరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, అనిల్, సంతోష్, చిన్న ప్రదీప్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 92 ఫిర్యాదులు...

- సోమవారం ప్రజావాణిలో బారులు తీరిన ఫిర్యాదుదారులు
ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- సంబంధిత అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి





**ఇబ్రహీంపట్నం మే 18 ప్రజాజ్యోతి:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (92) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జనాభా గణన-2027 కార్యక్రమంలో పాల్గొన్న, జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో నిర్వహి జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ( రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజబోల్లారం తండాలో తాగునీటి సమస్యకు సమస్యకు చెక్

- నూతన తాగునీటి పైప్లైన్ పనులను ప్రారంభించిన కౌన్సిలర్



**మేడ్చల్, మే 18 (ప్రజాజ్యోతి):** వార్డు ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తామని ఎల్లంపేట మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ అన్నారు. వార్డు పరిధి రాజా బొల్లారం తండాలో గత కొద్ది సంవత్సరాలుగా ఉన్నటువంటి తాగునీటి నీటిసమస్యకు కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ చెక్ పెట్టారు. సోమవారం రాజబొల్లారం తండాలో అంగన్వాడి సెంటర్ నుండి ఎల్లమ్మ దుర్గమ్మ ఆలయం వరకు సుమారు 500 మీటర్ల మేర నూతన తాగునీటి పైప్ లైన్ పనులను కౌన్సిలర్ మాలోత్ శాంతి రాజు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో నూతన తాగునీటి పైప్లైన్ ఏర్పాటు చేయించినట్లు చెప్పారు. స్థానిక వార్డు ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తీసుకొస్తే వారి పరిష్కారం దిశగా పనిచేస్తామని కౌన్సిలర్ శాంతి రాజు నాయక్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను తీర్చిన వార్డు మెంబర్ కేతరాజు మంజుల నరసింహ



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 18 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు గ్రామపంచాయతీ పరిధిలోని 13వ వార్డు జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీలో త్రాగునీటి పైప్ లైన్ పగిలిపోవడంతో నీరు వృధాగా వెళ్ళిపోతున్నాయి.అసలే వేసవి కాలం కావడంతో కాలనీవాసులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీవాసులు సమస్యను 13వ వార్డు సభ్యులు కేతరాజు మంజుల నరసింహ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి ఆయన కాలనీవాసులకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు రాత్రి వేళల్లోనూ దగ్గరుండి పగిలిపోయిన మంచినీటి పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయించడం జరిగింది. సమస్య పరిష్కారం కావడంతో జేఎన్ఎన్ యుఆర్ఎం కాలనీవాసులు 13వ వార్డు సభ్యులు కేతరాజు మంజుల నరసింహ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేతరాజు మంజుల నరసింహ మాట్లాడుతూ 13వ వార్డు పరిధిలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిపిఐ పార్టీ వార్డు సభ్యుడిగా కాలనీవాసులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు సభ్యులు దర్శనం యాదయ్య, 12వ వార్డు సభ్యులు దశరథ, కాలనీవాసులు సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న ఎన్‌టిఏ

న్యూఢిల్లీ లోని ఎన్‌టిఏ కార్యాలయం ముందు భారీ ఆందోళన చేపట్టిన ఎన్ఎస్ యుఐ



**కూకట్ పల్లి, మే 18 (ప్రజా జ్యోతి) :** ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వినోద్ జాఖర్ పిలుపు మేరకు, తెలంగాణ ఎన్ఎస్‌యూఐ నాయకుడు గొల్లా జాన్ వందలాది మంది కార్యకర్తలతో కలిసి న్యూఢిల్లీ లోని ఎన్‌టిఏ కార్యాలయం ముందు భారీ ఆందోళన చేపట్టారు. అనంతరం ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ 22 లక్షల మంది నీట్ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న అవినీతి పరులైన ఎన్ టి ఏ పై మా పోరాటం మరింత ఉగ్రరూపం దాల్చుతుందని అన్నారు. విద్యార్థుల కష్టం, తల్లిదండ్రుల కన్నీళ్లు, యువత కలలను నాశనం చేసిన ఈ నిర్లక్ష్య వ్యవస్థను దేశం ఇక భరించదని తెలిపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును అమ్మేసిన ఎన్ టి ఏను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయం కోసం ఎన్ఎస్‌యూఐ పోరాటం ఆగదు, వెనక్కి తగ్గదు చివరి వరకు కొనసాగుతుందని తెలిపారు.

## అన్నమాచార్య జయంతి ఉత్సవాల్లో కుమారి నిత్యశ్రీ కూచిపూడి నృత్యానికి విశేష స్పందన

- తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఘనంగా నిర్వహించిన ఆదర్శ కళా నిలయం కార్యక్రమం



**శేరిలింగంపల్లి,మే 18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య 618వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత, సాహిత్య, నృత్య కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.హైదరాబాద్‌కు చెందిన శ్రీ వశిష్ఠ నృత్య కళా భారతి విద్యార్థిని కుమారి నిత్యశ్రీ అందించిన కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ నాట్య గురువు కే దశరథ్ శిక్షణలో ఆమె అన్నమయ్య సంకీర్తనలకు అనుగుణంగా ప్రదర్శించిన భావప్రధాన నృత్యం సభికుల ప్రశంసలు అందుకుంది.చిన్న వయసులోనే నృత్యంలో ప్రతిభ కనబరిచిన నిత్యశ్రీ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు కళాభిమానులు అభినందించారు. ఆమె అభినయం, నాట్య కదలికలు, భావ వ్యక్తీకరణ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో పలువురు కళాకారులు భక్తి సంగీతం, సాంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అలరించారు. తెలుగు సంస్కృతి, సాహిత్య సంపదను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఉపాధి హామీ మినీ పర్కులేషన్ ట్యాంక్ పనులు ప్రారంభం





**తలకొండపల్లి,మే 18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా సోమవారం మినీ పర్కులేషన్ ట్యాంక్ పనులను గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ప్రారంభించారు.సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ఉపాధి హామీ పనులు రైతులకు గ్రామస్తులకు ఎంతో దోహదం పడతాయని వారు తెలిపారు.మినీ పర్కులేషన్ పనుల ద్వారా చెట్లను తొలగించడం కూడిక తీయుట వంటి పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు.కూలీలందరూ వేసవికాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున తలపై టోపీ గాని తెల్లటి గుడ్డల వంటి వస్తువులను వాడాలని నీళ్ళు ఎక్కువ తాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు కాకి నరసింహ వార్డు సభ్యులు సప్పిడి సునీత ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సేవలకు గౌరవ డాక్టరేట్



**చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని కందవాడ గ్రామానికి చెందిన బాలాపూర్ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సోలిపురం ప్రతాప్ రెడ్డికి విద్యారంగంలో విశిష్ట సేవలకు గాను గౌరవ డాక్టరేట్ లభించింది. చెన్నైలోని భారతీయ విద్యాభవన్‌లో ఆదివారం నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో "డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్" గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడం, ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం చేయడం, విద్యార్థులను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అమృతవల్లి, ఫౌండర్ వెంకటేష్, నరసింహ గౌడ్‌తో పాటు రష్యా, థాయిలాండ్, శ్రీలంక రాయబారులు, చెన్నై పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ప్రతాప్ రెడ్డి అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. గత 18 ఏళ్లుగా విద్యారంగంలో సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సహచరుల సహకారానికి దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలి...

సంబంధిత అధికారులకు ఆదేశాలు :ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి



**ఇబ్రహీంపట్నం మే 18 ప్రజాజ్యోతి:** ప్రజావాణి ద్వార తమ సమస్యలు పరిష్కారించాలని 21 దరఖాస్తులు ప్రజలు చేసుకున్నట్లు ఆర్డిఓ అనంతరెడ్డి పేర్కోన్నారు. సోమవారం ప్రజావాణి అనంతరం అర్జిఓ మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో భూ భారతికి 4, ఫించన్లు, విద్యుత్తు లోఓల్టేజీ సమస్య పరిష్కరించాలని, ఇందిరమ్మ మంజూరికై 1, పలు మండలాల్లో పెండింగ్ భూ సమస్యలు పరిష్కరించాలని 9, ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని పలు సమస్యలపై ప్రజలు పిర్యాధు చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పంపించి త్వరలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఆర్డిఓ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు

## చికిత్స పొందుతున్న వ్యక్తికి సర్పంచ్ పరామర్శ



**తలకొండపల్లి, మే 18 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని బదునాపూర్ గ్రామానికి చెందిన నాయిని దేవేందర్ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ తుక్కుగూడ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తలకొండపల్లి సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కటికల శేఖర్ యాదవ్ చికిత్స పొందుతున్న దేవేందర్ గౌడ్ ను సోమవారం పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాయిని లక్ష్మీకాంత్ గౌడ్, తోటపల్లి మల్లేష్ తదితరులు ఉన్నారు.

## అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

– తహసీల్దార్‌కు భానూరి శివశంకర్ గౌడ్ వినతి



**చేవెళ్ల మే 18(ప్రజా జ్యోతి):** తోల్కట్ట గ్రామంలో ప్రభుత్వ, ఇరిగేషన్ భూముల్లో అక్రమంగా వెంచర్లు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని చేవెళ్ల నియోజకవర్గం లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ వాగులకు సంబంధించిన భూముల్లో అసైన్డ్ రైతులను తొలగించి పట్టాదారు మార్పులు చేసి వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు. ఇరిగేషన్ భూములకు హద్దులు నిర్ణయించి, అసైన్డ్ రైతుల భూములను రక్షించాలని కోరారు. ప్రత్యేకంగా తోల్కట్ట గ్రామ సర్వే నంబర్ 124లోని ఒక ఎకరం 20 గుంటల భూమిలో కొత్తగా వెంచర్ వేస్తున్న హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై తహసీల్దార్ గౌతమ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## అనుమతులు లేకుండా పాఠశాలలు నడిపితే కఠిన చర్యలు

– మండల విద్యాధికారి శంకరయ్య



**మేడ్చల్, మే 18 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలల్లో తమ పిల్లలకు అడ్మిషన్ తీసుకునే ముందు సదరు పాఠశాలకు సరైన అనుమతులు ఉన్నాయో లేదో గ్రహించాక మాత్రమే అడ్మిషన్ తీసుకోవాలని మేడ్చల్ మండల విద్యాధికారి శంకరయ్య సూచించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మేడ్చల్ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమకు సంబంధించిన ప్రభుత్వ అనుమతుల కాలపరిమితి తేదీలను పరిశీలించుకుని అనుమతులు లభించిన మేరకు మాత్రమే తరగతులు నిర్వహించుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన పాఠశాలలు అనుమతుల గడువు ముగిసినట్లయితే నిబంధనల మేరకు వెంటనే పునరుద్ధరణ అనుమతులు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ముందస్తు అనుమతి పొందకుండా వచ్చే విద్యా సంవత్సరం అనగా 2026-27లో తరగతులు నిర్వహించినచో ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పాఠశాలను సీచేసి కఠిన చర్యలు తీసుకుంటామని మండల విద్యాధికారి శంకరయ్య హెచ్చరిక జారీ చేశారు.

## స్థానిక క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న "మహాదేవ్ క్రికెట్ టోర్నమెంట్" : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మే 18 (ప్రజాజ్యోతి):** గాజుల రామారం డివిజన్ పరిధిలోని పీఎంఆర్ బ్యాంక్వెట్ హాల్‌లో నిర్వహించిన "మహాదేవ్ క్రికెట్ టోర్నమెంట్" విజయోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న యువ క్రికెట్ ప్రతిభను వెలికితీయడంలో "మహాదేవ్ క్రికెట్ టోర్నమెంట్" కీలక పాత్ర పోషిస్తోందన్నారు. హెచ్‌సీఏ బి-లీగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహాదేవ్ క్రికెట్ జట్టుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. యువత క్రీడల్లో మరింత రాణిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపై అజాగ్రత్తగా వ్యవహరించకండి

– ట్రాఫిక్ సిఐ మధుసూదన్



**మేడ్చల్, మే 18 (ప్రజాజ్యోతి):** జాతీయ రహదారిపై పాదచారులు సురక్షితం కానీ ప్రాంతాలలో ఇష్టానుసారంగా రోడ్డు దాటడం అత్యంత ప్రమాదకరమని మేడ్చల్ ట్రాఫిక్ సిఐ మధుసూదన్ అన్నారు. సుచిత్ర నుండి కాలకల్ వరకు జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ సీఐ మధుసూదన్ సోమవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సురక్షితం కానీ ప్రాంతంలో పాదాచారులు రోడ్డు దాటే సమయంలో ప్రమాదాల బారిన పడి ఇద్దరు మృతి చెందగా మరో ఐదుగురు గాయాల బారిన పడ్డారని పేర్కొన్నారు. తొందరపాటులో ఎక్కడపడితే అక్కడ రోడ్డు దాటడం వల్ల ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు రోడ్డు దాటేటప్పుడు సహనంతో జాగ్రత్తగా రోడ్డు దాటాలని సూచనలు చేశారు. అదేవిధంగా రాత్రి సమయంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న కారణంగా రహదారిపై ట్రాఫిక్ పోలీసు సిబ్బంది రిఫ్లెక్టివ్ టేప్ లను సైతం అతికించారని, ఈ సమస్యను ఎన్ హెచ్ఏఐ దృష్టికి సైతం తీసుకెళ్లడం జరిగిందని సీఐ మధుసూదన్ చెప్పారు. మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుద్యోగులకు భరోసా అయాన్ కోచింగ్ సెంటర్

– రెండు లక్షల ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి
– ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలి లేదంటే ఉద్యమం తప్పదు
– ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు





**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** దిల్‌సుఖ్‌నగర్‌లో ఆయాన్ ఇన్‌స్టిట్యూట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, పోటీ పరీక్షల కోసం శిక్షణ అందిస్తున్న మహమ్మద్ అన్వర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. రాత పరీక్షలతో పాటు ఫిజికల్ ట్రైనింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా యువత ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలోని పోలీస్, విద్య, వైద్యం, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ లేకపోవడంతో నిరుద్యోగ యువత వయోపరిమితి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జి అనంతయ్య, విద్యార్థి సంఘం అధ్యక్షులు పగిళ్ల సతీష్, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, బీసీ సంఘం కన్వీనర్ శివకుమార్ యాదవ్, భీమరాజ్ యాదవ్, సెక్రెటరీ జనరల్ అంజి గౌడ్ గంజి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ నగర్ -- సూర్య ఎన్‌క్లేవ్‌లో మురుగునీటి సమస్యలపై పాదయాత్ర, పరిశీలన

మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్





**మచ్చబొల్లారం, మే 18: (ప్రజా జ్యోతి)ద:** ప్రేమ్ నగర్ మరియు సూర్య ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో ఉప్పొంగుతున్న యూజీడీ డ్రైనేజీ లైన్లు, ఓపెన్ నాలాలో పేరుకుపోయిన మట్టికట్టల సమస్యలపై స్థానిక ఆర్‌డబ్ల్యూఏల అభ్యర్థన మేరకు మాజీ కార్పొరేటర్, 190 ఛ 191 డివిజన్ ఇన్‌చార్జ్ రాజ్ జెతేందర్ నాథ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తక్షణమే డీసిల్టింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించారు. కొన్ని ప్రాంతాల్లో నాలా శుభ్రపరిచే పనులు చేపట్టేందుకు రైల్వే శాఖ అనుమతులు అవసరమని అధికారులు తెలిపారు. డ్రైనేజీ మురుగు తొలగింపునకు జేసీబీ యంత్రాలు, కార్మికుల సహకారం అవసరమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు ప్రారంభిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. పరిశీలన కార్యక్రమంలో ఎంఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు మహేష్ (డీఈ), రవళి (ఏఈ), సుజయ్ (మేనేజర్), వర్క్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు ప్రవీణ్, నరసింహులు, మణికుమార్, రాజ్‌కమల్, దశరథ్, రవికుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, దేవా, రామ్, చౌదరి తదితరులు హాజరయ్యారు.

# స్విమ్మింగ్ పూల్‌లో పడి యువకుడు మృతి

– కనకమామిడి ఫామ్ హౌస్‌లో విషాద ఘటన
– ఫామ్ హౌస్ పార్టీలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలన్న ప్రజలు





**మొయినాబాద్, మే 18 (ప్రజా జ్యోతి):** మసీద్‌బండ, కొండాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన యువకుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కనకమామిడి గ్రామ పరిధిలోని ఫామ్ హౌస్‌లో జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదుదారు కొడిచెర్ల ప్రభాస్ తెలిపిన వివరాల ప్రకారం, తన అన్న కొడిచెర్ల సాయికుమార్ (28), బిక్షపతి కుమారుడు, కెనరా బ్యాంకులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈ నెల 17వ తేదీ ఉదయం సుమారు 8 గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి విశాఖపట్నం వెళ్తున్నట్లు ఇంటి నుంచి బయలుదేరినట్లు కుటుంబ సభ్యులకు తెలిపాడు. అయితే 18వ తేదీ తెల్లవారుజామున సుమారు 4:27 గంటలకు సాయికుమార్ స్నేహితుడు జావిద్ ఫోన్ చేసి, సాయికుమార్ మృతి చెందినట్లు మరియు భాస్కర్ ఆసుపత్రిలో ఉన్నట్లు సమాచారం ఇచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక విచారణలో భాగంగా కనకమామిడి గ్రామంలోని వ్యాస్ ఫామ్ హౌస్‌లో పార్టీ జరుగుతున్న సమయంలో సాయికుమార్ ప్రమాదవశాత్తూ స్విమ్మింగ్ పూల్‌లో పడిపోవడంతో మృతి చెందినట్లు తెలిసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నారు. ఇటీవల ఫామ్ హౌస్‌లలో జరుగుతున్న పార్టీలపై పోలీసులు మరింత నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. యువకుడి ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## హయత్ నగర్ లో కుళ్ళిన స్థితిలో వ్యక్తి మృతదేహం



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 18 (ప్రజాజ్యోతి):** కుళ్ళిన స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం లభించిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సోమవారం మధ్యాహ్నం సుమారు గం 3:30 నిమిషాల సమయంలో బాతుల చెరువు సమీపంలో గల స్మశాన వాటికలో ఒక వ్యక్తి మృతదేహం కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న విషయాన్ని గమనించిన ఈతకు వెళ్లిన కొందరు యువకులు హయత్ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ హుటాహుటిన తన సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉండి కాళ్లు చేతులు కుక్కలు శరీర భాగాలను పీక్కొని తిన్నట్లుగా గుర్తించారు. మృతదేహాన్ని గుర్తించే వీలులేని స్థితిలో ఉండడంతో ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ క్లూస్ టీం కి సమాచారం ఇవ్వగా వారు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. మృతుని ప్యాంట్ జేబులో దొరికిన ఆధార్ కార్డు ఆధారంగా మృతుడు చింతకుంట్ల అఖిల్(30) తండ్రి పేరు రాములు, తుంగతుర్తి మండలం గొట్టిమర్తి గ్రామం నివాసిగా భావిస్తున్నారు. వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని,హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## రెండింతలైన క్రెడిట్ కార్డు లావాదేవీలు

**ముంబై :** దేశవ్యాప్తంగా క్రెడిట్ కార్డు ద్వారా జరిపే లావాదేవీలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. 2021 నుంచి 2025 మధ్యకాలంలో క్రెడిట్ కార్డు లావాదేవీలు 2.6 రెట్లు పెరిగాయని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది. ప్రైవేట్ రంగ బ్యాంకుల క్రెడిట్ కార్డుల మార్కెట్ వాటా మరింత పెరిగినట్టు తెలిపింది. 2021లో 216 కోట్ల క్రెడిట్ కార్డుల లావాదేవీలు జరుగగా..2025 నాటికి ఇవి 570 కోట్లకు చేరుకున్నాయి. విలువపరంగా చూస్తే రూ.8.9 లక్షల కోట్ల నుంచి రూ.23.2 లక్షల కోట్లకు చేరాయి. అంటే సగటున ఏడాదికి 27 శాతం చొప్పున ఎగబాకాయని పేమెంట్ సిస్టమ్ నివేదికలో వెల్లడించింది. అలాగే డెబిట్ కార్డు లావాదేవీలు మాత్రం 408.7 కోట్ల నుంచి సగానికి సగం 133.6 కోట్లకు పడిపోయాయి. వీటి విలువపరంగా చూస్తే కూడా 2021లో రూ.7.4 లక్షల కోట్ల స్థాయిలో ఉండగా, అదే 2025 నాటికి రూ.4.5 లక్షలకు తగ్గాయని తెలిపింది. 2021లో 67.7 శాతంగా ఉన్న ప్రైవేట్ రంగ బ్యాంకుల క్రెడిట్ కార్డుల వినిమయం 2025 చివరినాటికి 71.1 శాతానికి పెరిగింది.

## యోగా, ధ్యానం ప్రతి వారి జీవితంలో భాగం కావాలి





– ఎంపీడీవో రాధా రాణి

**యాచారం, మే 18 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో యోగా, ధ్యానంపై ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యాచారం గ్రామపంచాయతీలో సర్పంచ్ మస్కు అనిత శరణం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి యోగ, ధ్యాన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధా రాణి మాట్లాడారు. మానవ జీవితంలో యోగా ధ్యానం అత్యంత ప్రాధాన్యత కలిగినవని శారీరక మానసిక ఆరోగ్య దృఢత్వానికి యోగా ధ్యానం ఎంతగానో దోహద పడతాయన్నారు. ఆరోగ్యకరమైన జీవనం కోసం కొంత సమయం యోగా, ధ్యానం చేయడం వల్ల మెరుగైన మానసిక శక్తి, ఆలోచన విధానం అలవడుతుందన్నారు. యోగా, ధ్యానం ప్రతి వారి జీవితంలో భాగం కావాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంఈఓ పాండురంగారెడ్డి, ఎంపీఓ శ్రీలత, పలువురు నాయకులు, యువత పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుని ఆత్మహత్య

**యాచారం, మే 18 (ప్రజాజ్యోతి):** ఉరి వేసుకొని ఓ యువకుడు తనువు చాలించాడు. సోమవారం మృతుని తండ్రి గిరమోని అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పోలీస్ స్టేషన్ పరిధిలోని గున్గల్ గ్రామానికి చెందిన గిరమోని కిరణ్ (23) సోమవారం ఉదయం 9:30 కు తన ఇంట్లో ఎవరు లేని సమయంలో పడక గదిలో ఓ చీరతో పై కప్పు కు ఉన్న రాడ్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన కుమారుడి మృతిని తెలుసుకున్న తండ్రి అంజయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

## ఇచ్చింది తీసుకున్నాడు ప్రాణాలు కాపాడాడు

పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శీనన్న



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నాగోల్ లోని పవన్ సాయి హాస్పిటల్ అధినేత ఆలేటి శ్రీనివాస్ గౌడ్ శాలిగౌరారం మండలం ఊట్కూరు గ్రామానికి చెందిన వేముల పార్వతమ్మ అకస్మాత్తుగా కిందపడటంతో కడుపులో ప్లీహం పగిలి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్‌ను సంప్రదించగా, ఆమెను ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించారు. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి ప్రాణాపాయ స్థితి నుంచి మహిళను కాపాడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం ఆరోగ్యంగా ఇంటికి పంపించడంతో డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్‌కు కుటుంబ సభ్యులు పేదల పెన్నిధి శ్రీనివాస్ గౌడ్ అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్ ప్రారంభం

"మాజీ కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** కొత్తపేట--నాగోల్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన మహావీర్ జెనరిక్ మెడికల్ స్టోర్ ను కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్లు తక్కువ ధరల్లో అందుబాటులో ఉండడం వల్ల సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. స్టోర్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు శ్రీనివాస్ రావును అభినందించారు. కార్యక్రమంలో రీజనల్ హెడ్ శ్రీకాంత్ బీజేపీ నాయకులు కొత్త తిరుమల, వెంకట్ రెడ్డి, శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులకు మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్ అభినందనలు



**అబ్దుల్లాపూర్ మెట్టు మే18 (ప్రజా జ్యోతి)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని నూతనంగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీ, డివిజన్ల అధ్యక్షులకు మాజీ ఎంపీపీ బుర్రరేఖ మహేందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండల అధ్యక్షులుగా బింగి దేవదాసు గౌడ్, కుంట్లూరు 51 వ డివిజన్ అధ్యక్షులుగా భీమగౌని భాస్కర్ గౌడ్, పెద్ద అంబర్పేట్ 52వ డివిజన్ అధ్యక్షులుగా పండుగల రాజు, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా రావణమోని లింగం ముదిరాజ్, ఇబ్రహీంపట్నం టౌన్ అధ్యక్షులు ఎండి గౌస్ పాషా నియమితులైన సందర్భంగా వారు శు భాకాంక్షలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుందని,కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బుర్ర రేఖ మహేందర్ గౌడ్ సూచించారు.

## తెలంగాణ ఈఏపీసెట్ 2026 టాపర్ రుషికి గవర్నర్ సత్కారం



M. Rushi (2nd from Left), student of Resonance Junior Colleges, Hyderabad & TG EAPCET 2026 1st ranker; being felicitated by the Shri Shiv Pratap Shukla, Honourable Governor of Telangana; at the Lok Bhavan, today; also seen is her mother & Mr Markandeya (Extreme Right), COO, Resonance Hyderabad Centres. Rushi rewrote four decades of history by becoming the first girl student to secure the 1st Rank in TG EAPCET 2026.

**శేరిలింగంపల్లి,మే18 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఇంజినీరింగ్, అగ్రికల్చర్ ౘ ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ ఈఏపీసెట్) 2026లో మొదటి ర్యాంకు సాధించిన రెసోనెన్స్ జూనియర్ కళాశాలల విద్యార్థిని రుషిని గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల లోక్ భవన్‌లో సత్కరించారు.ఆమె అద్భుత ప్రదర్శనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఎంసెట్ 1986లో ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాలలో ఇంజినీరింగ్,మెడికల్ విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షగా నిలిచింది. కాలక్రమేణా ఈ పరీక్ష ఈఏపీసెట్ గా మారింది. రాష్ట్ర విభజన అనంతరం ఇది తెలంగాణ ఈఏపీసెట్, ఆంధ్రప్రదేశ్ ఈఏపీసెట్ వేర్వేరుగా కొనసాగుతోంది.నాలుగు దశాబ్దాలుగా అత్యున్నత ర్యాంకులు ఎక్కువగా అబ్బాయిలదే అయ్యేవి.ఈ సుదీర్ఘ ధోరణిని చెరిపేస్తూ చరిత్ర సృష్టిస్తూ రెసోనెన్స్ జూనియర్ కళాశాలలు హైదరాబాద్ కు చెందిన విద్యార్థిని ఎం రుషి టీజీ ఈఏపీసెట్ 2026లో రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంక్ సాధించింది.ఆమె ఈ అద్భుత విజయంతో రాష్ట్రంలో అగ్రస్థానాన్ని సాధించడం మాత్రమే కాకుండా అత్యంత పోటీతో కూడిన ఈ పరీక్షలో అబ్బాయిల ఆధిపత్యం అనే దాదాపు 40 ఏళ్ల భావనను కూడా చెరిపేసింది.ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పూర్ణ చంద్రరావు నర్రా మాట్లాడుతూ రుషి సాధించిన ఈ చారిత్రాత్మక విజయం రెసోనెన్స్ జూనియర్ కాలేజీల అధ్యాపకులు,సహ విద్యార్థులు,తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచిందన్నారు.ఇది కేవలం ఒక ర్యాంక్ మాత్రమే కాదని, ఇది మొత్తం తరానికి స్ఫూర్తిగా నిలిచే ఘన విజయమని పేర్కొన్నారు.

# రామంతాపూర్ బీరప్ప కళ్యాణం

## శ్రీ బీరప్ప స్వామి - కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం





**ఉప్పల్, మే 18, ప్రజా జ్యోతి :** రామంతాపూర్ గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో నేడు బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. రామంతాపూర్ గ్రామ కురుమ కుల పెద్దల సమక్షంలో కురుమల కుల గురువు ఒగ్గు పూజారుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పవిత్ర కళ్యాణ వేడుకలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ: "కురుమల కులదైవం బీరప్ప స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి. కురుమ సోదరుల ఆత్మీయ ఆహ్వానం మేరకు కళ్యాణంలో పాల్గొనడం నా అదృష్టం. రామంతాపూర్ గ్రామంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నాను" అని తెలిపారు. గ్రామ సంస్కృతి.. మన వారసత్వం అందరి దేవుడు..బీరప్ప స్వామి ఈ కార్యక్రమంలో రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కురుమ కుల పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**రాజన్న సిరిసిల్ల :** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు.జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



# మెట్రో రైళ్లకు కొత్త కోచ్‌లు

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు శుభవార్త. రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ప్రయాణికులకు నిల్చోని ప్రయాణం చేసే బాధ తప్పనుంది. హాయిగా కూర్చోని ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వం కొత్త కోచ్‌ల కొనుగోలుపై కీలక ముందడుగు వేసింది. ఇందుకోసం ఒప్పందం కుదుర్చుకోనుంది. హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు తీపికబురు అందింది. త్వరలో ప్రత్యేక కోచ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం తిరుగుతున్న మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రైళ్లల్లోని కోచ్‌లు ప్రయాణికుల రద్దీ అవసరాలకు తగ్గట్లు లేవు. రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు నిల్చోని ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉండటంతో కనీసం నిల్చోని ప్రయాణం చేయడానికి కూడా ఖాళీ ఉండటం లేదు. దీంతో తర్వాతి ట్రైన్ కోసం నిరీక్షించాల్సి వస్తోంది. ప్రస్తుతం సమ్మర్ కావడంతో మెట్రోలో రద్దీ విపరీతంగా పెరిగింది. జనంతో మెట్రో రైళ్లు కిటకిటలాడుతున్నాయి.ఈ క్రమంలో మెట్రో రైళ్లల్లో కొత్త కోచ్‌లు తీసుకురావాలని అధికారులు ఎప్పటినుంచో భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పుడు మరో ముందడుగు పడింది. ఇటీవల మెట్రోను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో కొత్త కోచ్‌ల ప్రతిపాదన మరోసారి తెరపైకి వచ్చింది. ఇందుకు వేగంగా చర్యలు చేపడుతున్నారు. దాదాపు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కొత్త కోచ్‌ల కోసం బెంగళూరుకు చెందిన భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్‌తో చర్చలు జరుపుతోంది. ఆ సంస్థ కొత్త కోచ్‌లను సరఫరా చేయనుండగా.. త్వరలో ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది. త్వరలోనే అధికారికంగా ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



**15 నెలల్లోనే కొత్త కోచ్‌లు సరఫరా**

తెలంగాణ ప్రభుత్వం ఆర్డర్ ఇస్తే.. 15 నెలల్లోనే కొత్త కోచ్‌లను బీఈఎంఎల్ సరఫరా చేయనుంది. ప్రస్తుతం నగరంలోని మూడు కారిడార్లలో 56 మెట్రో రైళ్లు సర్వీసులు అందిస్తున్నాయి. ఒక్కో రైలుకు 3 కోచ్‌లు మాత్రమే ఉండగా.. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఇవి సరిపోవడం లేదు. దీంతో కొత్త కోచ్‌లను ఏర్పాటు చేస్తే ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. ప్రయాణికులు నిల్చోని ప్రయాణం చేసే సమస్య కాస్త తగ్గుతుంది. రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడమే కాకుండా ప్రయాణికుల సీటింగ్ సామర్థ్యం పెరుగుతుంది. దీని వల్ల మెట్రో ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణం అందనుంది.

# పవన్ గొప్ప లీడర్



**హైదరాబాద్ :** టాలీవుడ్ యంగ్ హీరో అడివి శేష్... పవర్ స్టార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రశంసలు కురిపించారు. ప్రజా సమస్యలపై ఆయన స్పందించిన తీరు అద్భుతమని అన్నారు. కూటమి ప్రభుత్వంలో పవన్ రెండేళ్ల పదవీ కాలంపై ఆయన స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు.పొలిటికల్ లీడర్స్‌కు స్పందించే హృదయం ఉండాలని ప్రజలు కోరుకుంటారని... అలాంటి లక్షణాలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లో చూశానని చెప్పారు అడివి శేష్. 'పవన్ బాధ్యతలు తీసుకున్న తర్వాత నెల్లూరు జిల్లా గజ్జలవారిపల్లెలో విద్యార్థులు కొంతమంది రోడ్ సమస్యపై ఓ వీడియో పెట్టారు. అందరికీ ఆ వీడియో రీచ్ అయ్యే లోపే ఆ సమస్యపై పవన్ సార్ రియాక్ట్ అవ్వడం, పరిష్కారం చూపించడం జరిగిపోయాయి.చిలకలూరిపేటలో శారదా హైస్కూల్‌లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్‌కు పవన్ వెళ్లినప్పుడు విద్యార్థులు అడిగిన కంప్యూటర్స్, లైబ్రరీ సౌకర్యం అందించారు. కెరీర్ బిగినింగ్ నుంచి నాకు పవన్ సార్ అంటే చాలా ఇష్టం. ఆయన ఓ గొప్ప లీడర్ అయ్యారు. డిప్యూటీ సీఎం గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ పాలన ఇలాగే కంటిన్యూ కావాలి.' అని వీడియో రిలీజ్ చేశారు.

# 'సావిత్రి' ఆటనే మార్చేస్తుందట.. ది రెడ్ బ్యాగ్ టీంలో జాయిన్ అయిన రాశీ



రవికుమార్ సీరపు దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'ది రెడ్ బ్యాగ్'(ంష్ట్రవ =వస ద్భుగ్ర). హర్యానా యాక్టర్ కబీర్ దుహన్ సింగ్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీలో పాపులర్ నటి రాశీ కీలక పాత్రలో నటిస్తుంది. ఈ విషయాన్ని షేర్ చేస్తూ మేకర్స్ షేర్ చేసిన కొత్త అప్‌డేట్ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. రాశీ టీంలో జాయిన్ అయినట్టు తెలియజేస్తూ.. కొన్ని పాత్రలు కేవలం కథకు సపోర్ట్‌గా నిలుస్తాయి. కానీ సావిత్రి మాత్రం మొత్తం ఆటనే మార్చేస్తుంది.. అంటూ నయా అప్‌డేట్ షేర్ చేశారు మేకర్స్. సావిత్రి పాత్ర సినిమాకు బ్యాక్ బోన్‌గా ఉండబోతున్నట్టు తాజా న్యూస్ హింట్ ఇచ్చేస్తుంది. రాధ్య, స్నేహా సింగ్, ఆకాంక్ష ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. ఈషాన్ శంకర్, అవినాష్ బాదల్, భార్గవి ఈ మూవీలో ప్రసాద్ బెహరా ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ది రెడ్ బ్యాగ్ మూవీ ప్రీ లుక్‌లో నలుగురు అమ్మాయిలతో రిలీజ్ చేసిన పోస్టర్‌తో బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో సాగే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చారు. మరో పోస్టర్‌లో చేతినిండా రక్తం, ఆ బ్యాగును పట్టుకున్న తీరు, అక్కడే ఉన్న కత్తులు, తుపాకులు, రక్తపుమయంగా మారిన ఏరియా ఇలా ప్రతీ ఒక్కటి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. రవికుమార్ సీరపు ది రెడ్ బ్యాగ్‌కు దర్శకత్వం వహిస్తుండటమే కాకుండా కథ, కథనం సమకూరుస్తున్నాడు. నిర్మాత హరికృష్ణ సోమిశెట్టికి డెబ్యూ సినిమానే అయినా భారీ బడ్జెట్‌తో సినిమాను తెరకెక్కిస్తుండటం విశేషం. ఇంతకీ ది రెడ్ బ్యాగులో ఏముంది.. అనేది టీజర్‌తో ఏమైనా హింట్ ఇస్తారేమో చూడాలి.

# ఆ మూవీ రిలీజ్ ఎప్పుడు? ఇంతలోనే మరొకటి



తెలుగు బిగ్‌బాస్ షోలో పాల్గొన్న వాళ్లలో పలువురికి గుర్తింపు అయితే వచ్చింది గానీ ఆ సీజన్ తర్వాత వాళ్లని జనాలు పట్టించుకున్న దాఖలాలు అయితే లేవు. తొలి సీజన్ విన్నర్ శివబాలాజీ దగ్గర నుంచి లేటెస్ట్ సీజన్ విజేత కల్యాణ పడాల వరకు ఇదే తంతు. అలాంటిది గత సీజన్‌లో కొన్నిరోజులు మాత్రమే ఉన్న ఓ బ్యూటీకీ సుడిగాలి సుధీర్ కొత్త మూవీలో హీరోయిన్ ఛాన్స్ దక్కింది. 'జబర్దస్త్' కమెడియన్‌గా క్రేజ్ తెచ్చుకున్న తర్వాత సాఫ్ట్‌వేర్ సుధీర్, త్రీ మంకీస్ లాంటి మూవీస్ చేశాడు. వీటిని ఒక్కడు కూడా పట్టించుకోలేదు. కొన్నేళ్ల క్రితం చేసిన 'గాలోడు' మాత్రం ఊహించని హిట్ అయింది. ప్రస్తుతం 'గోట్' అనే మూవీ చేశాడు. ఈ మార్చిలోనే రిలీజ్ చేస్తామని అన్నారు గానీ దాని సంగతి ఏంటో తెలియట్లేదు. అదలా ఉండగానే 'సుధీర్ జోకర్' పేరుతో కొత్త చిత్రాన్ని ప్రకటించారు. ఇందులోనే సుధీర్ సరసన ఆయేషా జీనత్ హీరోయిన్‌గా చేయనుంది. ఈమె తమిళ నటి. గతంలో తమిళ బిగ్‌బాస్‌లో పాల్గొంది. గతేడాది తెలుగులో ప్రసారమైన బిగ్‌బాస్‌లోనూ పార్టిసిపేట్ చేసింది. కానీ ఆరోగ్య సమస్యలతో మధ్యలోనే వెళ్లిపోయింది. ఇప్పుడు సుధీర్ సరసన ఛాన్స్ కొట్టేసింది.




# పెద్ది ఏమైనా దేవుడి పేరా..? నా ఫేవరేట్ క్రికెటర్, రెజ్లర్, రన్నర్.. స్టన్నింగ్‌గా రాంచరణ్ పెద్ది ట్రైలర్

గ్లోబర్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది (ౡవసఎఅ). స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రానికి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ జూన్ 4న 2026 థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఇక్కడ ఏ కుర్రోడిని అడిగినా ఫేవరేట్ ప్లే ఆట మారుతుంది కానీ ఫేవరేట్ ప్లేయర్ (ఆటగాడు) మారడం లేదు.. అంటూ బొమన్ ఇరానీ చెబుతున్న డైలాగ్స్‌తో షురూ అయింది ట్రైలర్. పెద్ది ఈ ఏరియాలో ఏమైనా దేవుడి పేరా.. అంటే నా ఫేవరేట్ క్రికెటర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రెజ్లర్ పెద్ది సార్.. నా ఫేవరేట్ రన్నర్ పెద్ది సార్.. ఈ కుర్రాళ్లకు ఫేవరేట్ గుడిలో దేవుడు కాదు.. గ్రౌండ్‌లో దేవుడు. ఆటే నా పొగరు.. అంటూ రాంచరణ్ చెబుతున్న డైలాగ్స్ అభిమానుల్లో ఫుల్ జోష్ నింపుతున్నాయి. ఆ తర్వాత హీరోయిన్ జాన్వీకపూర్ ఎంట్రీ ఇవ్వడం.. ఆకాశంలో నుంచి చుక్కలు రాలిపడతాయంటారు కా కదా.. ఓ చుక్కమైనా విజయనగరంలో ఈ పూట రాలిపడినాదేంటి రా.. అంటూ స్నేహితుడిని అడుగుతూ కొత్త యాసలో సాగుతున్న రాంచరణ్ డైలాగ్స్ థియేటర్లలో అభిమానులు, మూవీ లవర్స్‌కు సరికొత్త అనుభూతిని అందించబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాయి. క్రికెట్, రెజ్లింగ్, రన్నింగ్.. ఇలా మల్టీ స్పోర్ట్స్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. నాకు ఆట గెలవడం కాదు.. బతకడం కావాలి.. అంటూ కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ పవర్ ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టేస్తున్నాడు. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పెద్ది చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.

# అవన్నీ రూమర్లే!

అచ్చ తెలుగందం శ్రీలీలకు యువతరంలో ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. అందుకే ఈ అమ్మడు విజయాలతో సంబంధం లేకుండా భారీ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నది. అదే సమయంలో గత కొంతకాలంగా ఈ భామ వ్యక్తిగత జీవితం గురించి రూమర్లు రావడం పరిపాటిగా మారింది. తాజాగా క్రికెటర్ తిలక్‌వర్మతో ఈ ఆమె డేటింగ్‌లో ఉందంటూ సోషల్‌మీడియాలో ప్రచారం జరుగుతున్నది. గత డిసెంబర్‌లో వీరిద్దరూ తిరుమలను సందర్శించడం, ఆపై ముంబయిలో టీ20 మ్యాచ్‌ను తిలకించడంతో డేటింగ్ వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా వీటిపై శ్రీలీల తల్లి స్వర్ణలత స్పందించారు. ఇవన్నీ కేవలం పుకార్లేనని, వాటిలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం శ్రీలీల కెరీర్ మీదనే దృష్టి పెట్టిందని వివరణ ఇచ్చారు. మరో ఐదేళ్ల తర్వాతే తన కూతురు పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేశారు. గతంలో బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్‌తో శ్రీలీల డేటింగ్‌లో ఉందనే ప్రచారం కూడా జరిగింది. ఈ వార్తలను కూడా స్వర్ణలత ఖండించారు. తానూ, కార్తిక్ ఆర్యన్ తల్లి ఇద్దరం గైనకాలజిస్టులం కావడంతో వృత్తిపరంగా కలుసుకొని అనేక విషయాలు మాట్లాడుకుంటామని, దీనిని కారణంగా చూపించి కార్తిక్ ఆర్యన్, శ్రీలీల మధ్య రిలేషన్‌షిప్ వార్తలను సృష్టించారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com